కోటీశ్వరగుప్త, శిఖరం

బాల్యవివాహ ఖండనము

వంగోలు, 1925

Record no. 157

Kōṭīśvaragupta, Śikharaṃ

Bālyavivāha khaṇḍanamu

Vaṅgōlu, 1925

Record no. 157

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

కోటీశ్వరగుప్త, శిఖరం.

బాల్యవివాహ ఖండనము / శిఖరం కోటీశ్వరగుప్త గారి వల్ల రచియింపబడినది. - వంగోలు : P.V.R.H.S. Press, 1925.

28 p. ;20 cm.

Record no. 157

Kōṭīśvaragupta, Śikharaṃ.

Bālyavivāha khaṇḍanamu / Śikharaṃ Kōṭīśvaragupta gāri valla raciyimpabaḍinadi. - Vaṅgōlu : P.V.R.H.S. Press, 1925.

28 p. ;20 cm.

Record no. 157

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

23

శ్రీః



కో॥ బా

బాల్యవివాహ ఖండనము

శిఖరం కోటీశ్వరగుప్త బి. ఏ., బి. యల్.,

గారివల్ల

రచియింపఁబడినది.

ఒంగోలు.

1925.

P. V. R. H. S. PRESS, ONGOLE.

బాల్యవివాహఖండనము.

కడచిన సెప్టంబరు మాసారంభమున సామ్రాజ్య శాసనసభ (Assembly) లో Age of Consent Bill అను బాలికానిషేక నిషేధపుఁజట్టము చర్చింపఁబడినప్పుడు, అట్టిబిల్లు మూలమున రక్తప్రవాహము చూడవలసివచ్చునుగాన అది అములులోనికి రాఁగూడదని యుండలి సభ్యులు కొందఱు ప్రతిఘటించిరఁట. దేశసేవకై పాటుపడెదమని కంకణము కట్టుకొని జనసామాన్యము పక్షమునఁ బ్రాతినిధ్యము వహించిన విద్యావంతులును లోకానుభవాన్వితులునగు శాసనసభాసదులే యిట్లు మాఱొడ్డియుండ, పూర్వాచార పరాయణులును మౌఢ్యాంధులగు పామర శిఖామణులును సంఘ సంస్కరణమన్న పులియో సింగమోయని గిలిగిలిగినవారై నిర్బంధ బాల్యవివాహ పద్ధతి మాన్పరాదని గట్టిపట్టుఁ బట్టియుండుట విడ్డూరముకాదు. అయిన నెవ్వరేని శాంతభావముతోను నిష్పక్షపాత దృష్టితోను విమర్శించి చూచిన పక్షమున, నీనిర్బంధ బాల్యవివాహపద్ధతి దుష్టమై దోషభూయిష్ఠమై సకలానిష్టముల కాలవాలమై శాస్త్రవిరుద్ధమై దానంజేసి దేశాభివృద్ధి నిరుద్ధమైయున్నదని తోపక మానదు. కొన్ని దృష్టాంతముల విచారింతము.

కొన్ని దినములక్రిందట, తనభార్యను దారుణముగా హత్యగావించిన జోగింద్రనాథుని కలకత్తా హైకోర్టు క్రిమినల్ సెషన్సువారు విచారించి మరణదండన విధించిరి. అపరాధియైన జోగింద్ర నాథుడు తలిదండ్రుల యింటనున్న పదియేండ్లు ప్రాయముగలభార్యలీలా

వతిని తనయింటికిఁ దోడ్కొని పోవుటకై వచ్చియుండి, మంచిరోజు
కుదురనందున శ్వశురగృహ నివాసము చేయుచుండెను. తొలుత
రెండురాత్రులలో పసిబాలయైన లీలావతి తనపెనిమిటికమర్చిన పడక
టింటనే శయనించెనుగాని, మూడవరాత్రి ప్రాణేశ్వరుండు పండుకొ
ను గదికిఁబోనొల్లక తల్లివద్దనే నిద్రించెను. మఱునాఁటిరాత్రి జోగీం
ద్రనాథుఁడు తాంబూల మంపుమనికోరగా, తల్లి కొమార్తెయైన లీలా
వతి చేతికిచ్చి పంపెను. అంతలో నతఁడు పడకటింటి తలుపు లోపల
గడియవేసి వెనుకటి రాత్రి తనతోడ పండుకొన నిచ్చగింపని బాలిక
యగు లీలావతిపై నాగ్రహావేశ పరవశుడై వద్దనున్న రబ్బరుగుద్దెముతో
దానితలఁ జిదియఁగొట్టి హత్యగావించెను. ఆమరణరోదనవిని తల్లి
మొదలగువారు తలుపు తెఱచుకొని చూచునప్పటికి లీలావతి రక్తప్ర
వాహములోమునిఁగి మృతినొంది యుండెను. ప్రాణమునకు ప్రా
ణమన్నట్లు జోగీంద్రునికి మరణదండన విధింపఁబడెను. యమలో
కమునందెట్టి నరకబాధలు యీమా — నవునికి కాదు దా — నవు
నికి విధింపఁబడునోగాని, యట్టిక్రూరకర్మునికి న్యాయస్థానమునందు
విధింపఁబడ్డ మరణశిక్ష చాలినంత శిక్షకాదనుటకు సందేహములేదు.
అది ప్రస్తుతాంశముకాదు. ఈకథవలన మనము గ్రహింపఁదగిన వి
షయము లెవ్వి? ఇట్లు జరుగుటకుఁ గారణమెద్ది? హిందూసం
ఘాచారమను పేర నతిఘోరమై, కడుహేయమై, చెలరేగి వేరుపురు
గువలె వినాశకరమైయుండు నిర్బంధబాల్య వివాహపద్ధతియే మూలకా
రణమైయున్నదని చెప్పక చెప్పుచున్నది. హిందువులలో సాధారణ
ముగా వరుడు యౌవనవంతుఁడై యుండునేగాని వధువుమాత్రము యౌ
వనరాని, అధికపక్షము పదియేండ్లప్రాయమేని లేనిదైయుండును. ఈడు

రాని పసికూన నీడువచ్చిన యువకునికంటఁగట్టుటచే, నసమవివాహమై
యనేక కష్టములకుఁ బాలుగావలసి వచ్చుచున్నది. జీవనోపాయ
మార్జింపశక్తిలేక తండ్రిపోషణలోనుండియు, వివాహబంధముచే భర్త
యనిపించుకొనువాఁడు మంగళసూత్రము కట్టినంతమాత్రముననే భార్య
యై ముందువెనుకలెఱుంగక యుండునట్టిపసిపిల్లను తనతోడసయ్యాటల
కురమ్మనికాంక్షించుచుండును. పెండ్లిముహూర్తమునాటి రాత్రియే వధు
వునువానిసమీపమునకుఁ బంపఁబెట్టు దురాచారముసైతము కలదు.
తాను కౌపీనమైనను ధరించియుండునో లేదో, అంత లేతవయస్సులో
నుండియే తల్లియొడలోనుండవలసినట్టి తనబాలభార్యను వివాహమైన
ప్పటినుండియు తనగృహమునకుఁ బంపుమనియు, తనకు శుశ్రూషలు
చేయుచుండ వలెననియు, తనగదిలోనే పరుండవలెననియు, వరుఁడు
నుగ్రీవాజ్ఞ లొసంగుచుండును. యుక్త వయస్సు రాని బాలభా
ర్యను ఏకాంతపునుంతనముల కామతించి నఖక్షత దంతక్షతములుచే
సి, పిల్లికిఁజెలగాట మెలుకకుఁ బ్రాణసంకట మన్నరీతిఁ బ్రీతిసేయుచు
తనకొక్క ప్రావీణ్యమును దేటపఱుచుచుండును. అత్తగారింటికి
లెమునకై యరుగుదెంచి, యిట్లాడుచుండు నల్లునిచేష్టలు సహింపఁజా
లక కానున్నది కానిమ్మని విసుగఁజెంది, యల్లుని కర్ధచంద్రప్రయో
గమర్పించి యంపకాలుచేసిన దృష్టాంతములుకూడ గలవు. బాల్య
వివాహ పద్ధతివలనఁ దలకూడునట్టి యిట్టియరిష్టము లనేకములున్నవి.
కడుపుచించుకొన్న ప్రేవులు తనకాళ్లపైఁ బడునన్నసామెతగా, మన
సంఘమునే రట్టుచేసికొనునట్లు పరిణమించును. మేనరికపుధర్మము
నిలుపవలయునన్న వాంఛతో వధూవరుల యీడులో నొక్కదినము
వ్యత్యాసమున్నను చాలునని పెండ్లిజరిపింతురు. మఱియు పెక్కు

దుర్భూహాలకుఁ బిచ్చి భ్రమలకు లోనై భార్య రజస్వలయైన తోడనే స్నానమురోజున గర్భాధాన మహోత్సవము జరిపించుకొందురు.

1921 వ సంవత్సరపు జనాభా లెక్కలవలన, హిందూదేశము నందు 15 యేండ్ల యీడునకు లోఁబడిన యాడువారిలో 329076 మంది బాలవితంతువులున్నట్లు తేలినది. వారిలో

0-1 సం॥ వయస్సు గలవారు		597	మందియు
1-2	...	494	„
2-3	...	1257	„
3-4	...	2837	„
4-5	...	6707	„
5-10	...	85037	„
10-15	...	232147	„
		329076	మందిగలరట

ఇట్టి విషాదకరమగు సంభవము మఱియొండు దేశమునందు గలదా? ఇంతమంది బాల వితంతువులున్నారే, వారిగతి యేమి? వారికిదారము లేదు, అధారము లేదు. వారికి జీవనోపాయమెద్ది? వారికి దిక్కెవ్వరు? వారిమొఱ నాలించు దీనబాంధవు లెక్కడనున్నారు? స్త్రీలు స్వాతంత్ర్యమున కనర్హులు. వారికి భాగస్వామ్యత హుళిక్కి. వారు ఉన్నతవిద్య నభ్యసింపరాదు. గౌరవముగా జీవించుటకేనిఁ దగు నుపాయములు వారికి లేవు. అనాథలై సదా పరాధీనలై, పరులపోషణకై ప్రతీక్షించుచు, విదలింపులకోర్చుకొని వంటయింటనో మూలయింటనో యడ్డమైన చాకిరిసేయుచు, కన్నవారిని కట్టుకొన్నవారిని తలం

చుకొనుచు, దురంతవైధవ్యచింతతో వారు పలువంతల పాలగుచుందురు. సౌభాగ్యవతులుగా నుండవలసినవారికిఁ బైఁజెప్పినదౌర్భాగ్యపుఁ బ్రతిబంధకము లేర్పఱిచి, గోరుచుట్టుపై రోకటిపోటన్న చందమున నిర్బంధబాల్య వివాహమును విధించి, యందుపై విధవా వివాహనిషేధమును శాసించినచో, వారు భరింపవలసియుండు నష్టకష్టము రదృష్టము లేమ విస్పష్టపఱుపవచ్చును? అయినను విధవావివాహప్రస్తావన ప్రస్తుతమేల? అదివ[illegible]దు. పైసూచికలోని 10 యేండ్లలోపుగాఁగల బాలికల విధవాత్వమునకు మాతాపితల జ్ఞానహీనతయే కారణమని వాదించినను, 10 యేండ్లు మొదలు 15 యేండ్లు లోపుగాఁగల బాలికల విధవాత్వమునకు నిర్బంధ బాల్య వివాహ పద్ధతియే మూల కారణమని తప్పక యొప్పుకొన వలసియున్నది. యుక్తవయస్సు రాక మునుపే యాడుబిడ్డలకు వివాహ మొనరింప వలయుననెడి వాలాయము లేనిచో, వారికట్టి దుస్థితి యింతలేఁ బ్రాయమునఁ బొసగియుండదు. పదియేండ్లు వచ్చిరాకముందే, అమ్మాయికి వరుడెక్కడ నున్నాడని వెదకులాడుచు, నెలుకలసానులఁ బిలిచిసోదెల నడుగవలసివచ్చుచున్నది.— బాలికా నిషేకనిషేధపుఁజట్టము మాత్రమేగాక, బాలికా వివాహనిషేధపుఁజట్టము సైతమున్నయెడల, నింతమంది బాల వితంతువులు హిందూదేశమునందు లేకపోదురు. బాలికా వివాహములు వాలాయముగాఁ గావించి, యేకారణముననో భర్తృవియోగము ప్రాప్తించినప్పుడు వైధవ్యభారము వారి బోడితలలపై వేయుటకన్న, బాల్యవివాహములే చేయకున్నచో స్త్రీలిట్టి దుస్థితికిఁ బాల్గాకయుందురు. బాలికలు వితంతువు లగుటకు నవకాశములు తగ్గియుండును. గృహిణులై జననులై వర్ధిల్లఁజాలిన మూఁడులక్షల ముప్పదివేల మంది

బాలవితంతువులు సంఘదురాచారమునకు బలియగుచుఁ, గన్నీరును మున్నీరుగా నేడ్చుచుండుట మాతృభూమికి శ్రేయస్కరమా? "కలకంఠి కంట కన్నీరొలికిన, సిరియింట నుండ నొల్లద"నుట యసత్యము కాఁజాలదు!

రెండు మూడేండ్ల క్రితమునఁ గలకత్తా నగరమునందు స్నేహలత యను కన్య తన్ను వరింపవచ్చు వారిమ్మని యడుగుచున్నంత వరకట్నము లీఁజాలక మంచిసంబంధము దొరకలేదని సంతాపము నొందుచున్న తల్లిదండ్రుల కష్టముల మాన్పనెంచి, తన వస్త్రముల కగ్గియంటించుకొని యాత్మహత్య చేసికొన్నట్టి ఘోరదృష్టాంతము మఱపురాకపూర్వమే, బారిసాల్ ప్రాంతములో నిటీవల మఱియొక కన్యక తనకై వరకట్నము నీయలేక కొందలపడుచున్న జనకుని చిత్తక్షోభము చూడంజాలక కిరసనాయిలులోఁ గట్టువస్త్రములు తడుపుకొని హవ్యవాహనునికి నసువుల నాహుతిగా నర్పించినట్లు వార్తలవలన తెలియుచున్నది. ఇట్టివి సంభవించుటకు నిర్బంధ బాల్యవివాహపద్ధతియే మూలకారణము. ఇక్కాలపు బాలురు ఆంగ్లేయవిద్య నభ్యసింప నారంభించి నప్పటినుండి యంగడిలోని సరకులపోల్కి వారివెలయు నానాటికిఁ హెచ్చు పెరుగుచున్నది. అందునకుఁ దోడుగా ఋతుమతులుగాకమునుపే బాలికల కుద్వాహమొనర్ప వలయునను వాలాయమున్న హేతువుచేత, దమకన్యలకర్హులైన వరుల నన్వేషించుటలో జననీజనకులు పడుకడగండ్లు మెండగుచున్నవి. విశ్వవిద్యాలయ పరీక్షోపట్టభద్రులైనవారు విపరీత ధనకాంక్షతోఁ దమ దేహములమ్ముఁ జూపుచుఁ బెండ్లియీడు వచ్చిన యాడుబిడ్డలు గలవారి నిర్బంధించి కట్నములం గుంజుకొనఁ జూచుచున్నారు. మఱియు నిర్బంధ బాల్యవివాహపద్ధతికై, బాలికకు ద్వాదశాబ్దములు దాటునేమో, కులము

వారి యాంక్షకుఁ బాల్పడవలసి వచ్చునేయని దేవురించుచు, నల్లుడురావలయునన్న నాఱుచెప్పలరుగ వలయుననుసామెత యదార్థముకాఁగా, సివమెత్తిన వానిభంగి బాలికయొక్క తండ్రి పల్లెపల్లె ద్రిమ్మరి యిల్లిల్లు దేవులాడి, తుదకుఁదగుపాటి మనువులభింపకయే తానుజిన్ననాటినుండి కడుమక్కువతో సాకి సంరక్షించుచుండు చిన్నికన్నియనెవరికో యొకరికి ధారవోయవలసినట్లు తటస్థించుచున్నది. ఇట్టియగచాట్లుండఁబట్టియే: "అఘంగాన్నువు గంటకంబె, సతి గొడ్రాలౌట మేలు", నియొకరు వ్రాసియున్నారు. ఈపాతకమెల్ల సంఘము భరింపవలసినదే!

మఱికొన్ని నిదర్శనములం జూతము. ఇటీవల నొక వివాహము జరిగెను, పెండ్లికొడుకు ఏబదియేండ్లదొద్దు. ఆరోగ్యవంతుఁడని చెప్పుటకును నోరాడదు. అతనికి పురాణేతిహాస వాసనకొంతగలదు. సర్కారుద్యోగియుఁగూడ. ముగ్గురు భార్యలొకరివెనుక నొకరు గతించిరి. తృతీయభార్యావియోగము సంప్రాప్తమగుడు, గృహకృత్యముల నవరించు దిక్కులేదని పండ్రెండేండ్ల బాలికను బునర్వివాహము చేసికొనెను. వరశేఖరునియొక్క యీయక్కఱకుఁ దోడు కన్యాదాతకు నింకొక్కయక్కఱ కాకతాళీయముగా దాపరించెను. అతనికొడుకు జామాత కాపురముండు పురమునకేగి చదువుకోవలసి వచ్చియుండ, నీపెండ్లిమూలమున వానికి బసవసతులును భోజనసౌకర్యములును సమకూడునన్న దురాలోచన — కాదు — దూరాలోచనతో జనకుఁడీయుద్వాహమునకు నియ్యకొని ముక్కుపచ్చలారని తనకన్యయొక్క గళమున మంగళసూత్రమను దారమును బంధిం

వఁ జేసినాఁడు. మఱియొక్కఁడు — ఆయుర్దాయమున నాలు పదులు దాటినయొక్కఁడు — తనస్వీకారపుత్రుని ద్వేషించి, యా సుంకలు గుడురన్న భ్రాంతితో మఱల పెండ్లికొడుకుగా నుద్దేశించి, యొక్క పదియడాటని పసికూన నగ్నిసాక్షికముగాఁ జేపట్టెను. దారిద్ర్యపీడితుఁడై నకన్యాదాత తనయుదరపోషణార్థమై యోలిఁగైకొని కన్యయొక్క యోగక్షేమము లిసుమంతయేనిఁ దలపోయక యావృద్ధునకుదాని నాలిఁగాఁజేయుట యెంతదౌష్ట్యమో గనుడు! దాతలకా కన్యాదానఫలము సిద్ధించినది. ప్రతిగృహీతలకా కన్యాఫలము లభించినది. కన్యాఫలముల వ్రాసినఫలముమాత్రము చింతాభరముతప్ప మఱొండుకాదు. అమ్మచెల్లా! ఈపాటి ముదుసలులు పలుమాఱు పెండ్లాడుట తప్పనిచెప్పుటకాదు. వారిస్వేచ్ఛావిహారమున కెవ్వరడ్డు? ఐరోపాదేశమునందు డెబ్బదియెనుబది యేండ్లపురుషులు పెండ్లాడుచున్నారు. అయితే వారు వరించువధువులు సైతమించుమించుగానంతవయస్సే కలిగినవారైయున్నారు. మనహిందూదేశమునందన్ననో యట్టిభాగ్యములేదు. ముసలయ్యలకు వివాహకాంక్ష ప్రబలినప్పుడు ముదిముద్దియలపైఁ గన్నువేయుచో, వారి నెవ్వరేమనరు. అట్లుగాక ముసలయ్యలు వరింపందొడంగి ముద్దరాండ్రను ముద్దాడఁజూచుట గర్భనిర్భేదకమగు సంఘటనమగుచున్నది. బాలికా వివాహము సేయునప్పుడు, కన్యాదాతలాభము కన్యాప్రతిగృహీత సౌఖ్యముమాత్రము పాటించుచో, కన్యాసౌఖ్యలాభము లెయ్యెడఁ గలుపవలయును? ఇది విచారించునదెవ్వరు? ఇంకొక్క దృష్టాంతము :— ఒకనికి ముప్పదియేండ్లదనుక వివాహముకాకయుండ, మేనమామకనికరమొంచి మూఁడేండ్ల బాలికయగు కొమార్తెనిచ్చి పెండిలిచేసి, చే

తిలోఁ జేయుంచి యప్పగింతపెట్టెను. అదియేమి గ్రహచారమోగాని పాణిగ్రహణమైనంతమాత్రాననేమి ప్రయోజనమనియు మంగలసానిమేనిం బరిగ్రహించినఁగాఁ దనకు మంగళమగుననియు గ్రహించి దానిని లంకించుకొని పెండ్లిజరిగిన కొన్నిదినాలకే యాతండు గృహము నిగ్రహించి వెడలిపోయెను. అయ్యోపాపము! వాఁడెంతకాలము వేచియుండఁగలఁడు? అమ్మకు యౌవనము కుదురుకొని వచ్చునప్పటికి అయ్యకు వార్ధక్యము ముదిరిపోవుకే. అయ్యవారికోస మమాసనిలిచియుండునా? ఇప్పుడాబాలిక గతియేమి? పైమూఁడుదృష్టాంతములలో యుక్తవయస్సువచ్చి యుండినచో నీడుజోడుకానట్టి యట్టియుర్దాయుస్సువారి నవ్వధువులుచెట్టవట్టి వారికర్ధాంగులగుటకు నిచ్చమెచ్చియుందురా? వారియనుకూల దాంపత్యమెప్పటిదైయుండును? ఋతుమతులైన తరువాత వారికుత్తరవాదులెవ్వరు? నూతెత్తుజాలకలోనంగుందుచుండుటయే వారిచ్చిపెట్టుకొన్నభాగ్యము, కాఁబోలు! ఇట్టివి బాల్యవివాహజనితమై పరిత్యములుగాక యితరములగునా? ధనముకన్న ప్రధానమైన దనందగు వయోనిధాన మివ్విధాన వృథాపోసేయవచ్చునా?

మేనరిక బాధ్యతచేతనో, తదితరబాంధవ్య ప్రేరణచేతనో, పిల్లకాయ లిచ్చిపుచ్చునట్టి పిల్లలనిచ్చి చిన్ననాట వారికంటఁ గట్టుట కొండదటిలో నలవాటైయున్నది. అట్టిచో పెద్దవారైనప్పుడు తామగ్నిసాక్షిగా బొట్టుకట్టియున్న యిల్లాండ్రనెల్లక వారినెగ్గించి యేవగించియేడాట లాడించుచు తాముప్యభిచరించుచుఁ దుదకుఁ గులకాంతలఁ జరులపాల్సేయుచుండు వల్లభులనేకులున్నారు. అట్టివారిలో భార్యల ఖూనీచేసిన పుణ్యాజనులుకూడ గలరు. తమ్మునిచ్చి యుద్వాహముజరి

గింప నెంచియుండు పెండ్లికొడుకులకుఁ వయఃపరిమితము లేదని యెఱింగినప్పుడు, యుక్తవయస్సువచ్చిన వధువులైనచో నట్టివారిఁ బెండ్లాడ నంగీకరింతురా?

పరిణయ విషయములలో వధువుల యోగక్షేమము లరయని వారు జనసామాన్యమందు పెక్కుమంది గలరని చెప్పవలసి యున్నది. నాయనమ్మ ముక్కాలిముసలియై కాటికిఁ గాళ్లుచాచుకొని యున్నప్పుడు, ముద్దుమనుమరాలి పెండిలిచూచి కన్నులుమూసికొనుగదాయని త్వరపడి పిల్లలకుఁ బెండ్లిచేయు వాడుక వ్యాప్తమైయున్నది. ఇవ్విధముగా గౌరీకల్యాణములతోఁ బసితనాన భార్యలైనవారు రజస్వలలుగాక పూర్వమే పూర్వసువాసినులై ప్రాణపదమైనట్టి పసుపు కుంకుమములు పోఁగొట్టికొని గంగాభాగీరథీ సమానలైన వారనేకులున్నారు. పేదలైనవారు మఱికొందఱు బాలికలంగన్న తండ్రులు సద్యఃఫలము నాసింపకపోయినను ఉత్తరోత్తరమున తాముత్తర దిక్పతులుగావచ్చునన్న చిత్తభ్రమతో డెబ్బదేండ్లుదాటి యేడవతూరి పెండ్లాడఁదలచియున్న వృద్ధవరులు ధనవంతులైయున్న చాలు. వారికిఁ దమ ముద్దుబాలలనిచ్చి తలంబ్రాలు పోయించుచుందురు. అట్టిచోఁ గాలధర్మముచేత జామాతలకిం ధనప్రాప్తి కలిగినప్పుడు కన్యాదాతలు తోడనేయాధనమును స్వాధీనముచేసికొని కూతులను దుర్వృత్తుల పాలుచేసివారి యౌవనధనము నాఱుమూడుచేసిన వారగుచున్నారు. ఇట్లు డెబ్బదవయేట పెండ్లాడువారి దేమితప్పు? శాస్త్రమొప్పుటలేదా? ఆచారమౌననుటలేదా? నిర్ధనలై విద్యావిహీనలై జీవనోపాయశూన్యలై యేదిక్కుఁ జూచిన నెట్టిదిక్కు లేనట్టి యబలలు, తరుణులు, కోమలులు, కామినులైనవారెంత లేతప్రాయమున విధవలైనను బునర్వివా

హము చేసికొనఁగూడదుగాని, పురుషసింహులు పురుష వ్యాఘ్రములు పురుషపుంగవులు, డెబ్బదేండ్లుదాటిననేమి, యెనుబదేండ్లు దాటనున్ననేమి, యేడుగురు భార్యలతో సంసారముచేసియున్న కామాతురులయ్యు — కామాతురులా గీమాతురులా; కామములేదు గీమము లేదు — పురుషత్వము పూజ్యమై, పౌరుషము పూర్ణానుస్వారమైయున్న పురుషమ్మన్యులు ఎంతపసి పిల్లలనేని పునర్వివాహము చేసికొనవచ్చును. చేసికొనక యెట్లుమానఁగలరు? ఇంటఁ గాచిపోయువారెవరు? లేవలేక కూర్చున్నప్పుడు లేవనెత్తువారెవ్వరు. పీనసాది వ్యాధులచే బాధితులైనప్పుడు దాదులవలె నాదరించువారెవరు? కూతులా అల్లుండ్ర యిండ్లకుఁబోవలెను. కొడుకులకా కోడండ్రతో సరిపోవును. వృద్ధులైన వారికెవ్వరండ? వారింజూచుకొన నితరులకేవగింత. కట్టుకొన్న యిల్లాండ్రుండుచో నంతపనియు వారికొప్పగింపవచ్చును. వారికి తప్పనివిధి. ఇటువంటి యాలోచనలతో నా పిల్లలకుఁ బెండ్లిచేయుట!

శా. కాంతాహేయము దుర్వికారము జరాకందూతిమిశ్రంబుహృ।
చ్చింతామూలము పీనసాన్వితము ప్రస్వేదద్రవణాకంపన।

భ్రాంతిస్ఫోటకయుక్తమీముదిమి ... అని ముసలితనము శ్రీభాగవతమున వర్ణింపఁబడియున్నది. కాంతాహేయమాదిగాఁగల షడ్విశేషణాన్వితమగు నీముసలితనమును ముందుజవ్వనులు కానున్న చిన్నకన్నెల కంటఁగట్టి తత్సాహచర్యానుషంగముతో వారిని సంతృప్తినొందుడని చెప్పుట హిందువులకే చెల్లును. "కయ్యంబునకు మఱి నెయ్యంబునకు మఱివియ్యంబునకుఁ దుల్యవిధము వలయు," నను న్యాయము వివాహవిధానముల కన్వయింపదు కాఁబోలు! మత్స్యకిశోరన్యాయమును ప్రయోగించుట శ్రుతిస్మృతి విహితమా? ఇట్లుపేర్కొన్న

దురాకృతములన్నియు, హిందూ సంఘములో ద్విజులని పేరెన్నికఁగన్న హెచ్చుకులములవారివే. ద్విజులనగా నిరక్షరకుక్షులై గాలిని గిరిపోవు పక్షులనుకొనరాదు. అక్షరజ్ఞానయుతులై వేదోక్త కర్మాచరణచే దద్వ్యక్షరకృత బిరుదాంకితులైన బ్రాహ్మణ వైశ్య కులములవారే. చూడంజూడ నిట్టిదురాచారము లెన్నియోగలవు. అవి లెక్కకు మిక్కుటమై వృద్ధిపక్షచంద్రునిభాతి నేటేట నానాట వృద్ధినొందుచున్నవి. వీనినెల్ల మాన్పించు నుపాయములెవ్వి? యీదురాచారప్రవాహముల నరికట్టఁగలకార్తవీర్యార్జునులెవ్వరు?

నిర్బంధ బాల్యవివాహపద్ధతి లేకున్న పక్షమున, వయస్సుముదిరిన పురుషులు పునర్వివాహ ప్రయత్నము చేయుప్పుడు కేవలము పసిబాలలుగాక యౌవనవతులే చిక్కుచుందురు. యౌవనవతులు లభింపని కారణముచేతఁ గొందఱు విధవావివాహమునకుంగడంగి సంఘమునుండి వెలియగుచున్నారు. మఱికొందఱు పసిబాలలఁబరిణయమాడనొల్లక జాయావిహీనులై జారత్వదోషాపవాదములకు గుఱియగుచున్నారు.

పైన సూచింపఁబడ్డ యడ్డాదిడ్డిదాంపత్యములు దుఃఖభాజనములని యెల్లరెఱింగినదే. అయ్యనర్థములన్నియు నందరికిని గన్నులఁగట్టినట్లగపడుచునేయున్నవి. అయ్యవి యనుభవవేద్యమైనప్పుడు కంటఁదడిపెట్టని వారుండరు. ఱాతిడెందమేని కరగకమానదు. ఇట్లుండియుసంఘీభావమభావమైయున్న కారణమున, వానిని నిర్మూలముచేయనెవ్వరును ముందంజవేయలేకున్నారు. రాజశాసనమే శరణ్యమని స్ఫురించుచున్నది.

పూర్వాచారపరాయణుల ప్రస్తావన యటుండ, నిర్బంధబాలికావివాహ పద్ధతివలన సంభవమగుచుండు నష్టకష్టముల ననుభవించినవారును, వానిని గ్రహించినవారును సంస్కరణోద్యుక్తులై యుండియు, కులసభాపతులాంక్షపెట్టుదురన్న భీతితో నిజభావప్రేరితముగాఁ బ్రవర్తింప ధైర్యముచాలక లోనఁగుందుచుండువారు గొందఱును, కన్యలుప్రౌఢలైనచో నిగూఢముగానుంచువారు గొందఱును గలరు. నేను చెవులారఁ విన్నసంగతి వినిపించెద. మదరాసులో నేనొక్కరిని సందర్శింపఁబోయినప్పుడు. వారియింట నొకవధువు కంటఁబడ, "అమ్మాయికీడువచ్చినదే పరిణయప్రయత్నము చేయుచున్నారే" మని యడిగితిని. "అంకుల్కై తహతహపడనేల, యీడువచ్చిననేమి? బ్రహ్మకూర్చినవాడే తనంతట వెదకుకొనివచ్చు" నని నిశ్చింతతోఁ దనమనోవైఖరినిఁ దెల్లముగఁ బ్రకటించెను. దీనిభావమేమి? గూఢముగానుంచినచో సంఘము పైఁబడజాలదను ధైర్యముతక్క వేఱుగాదు. ఇట్టి దృష్టాంతము లనేకములున్నవి. కులాచారమను పిశాచము సదాప్రత్యక్షమై కన్నులయెదుటఁ దాండవించుచు, మనల ధైర్యముతో మెలఁగఁజాలనీయకయు ఋజుప్రవర్తనతో వర్ధిల్లనీయకయుఁ బిఱికిపందలుగాఁజేసి, దేశవినాశకమై కసిమసంగి యథేచ్ఛముగఁ జరించుచున్నది. మనకర్తవ్యమేమి?

ఇటీవల నొకబాలిక పండ్రెండవయేట రజస్వలకాఁగా, స్నానమునాడే మేళతాళములతో నిషేకమహోత్సవము జరిగింపఁ దోడ్తో గర్భవతియయ్యెను. పదుమూడు వర్షములు ముగియకమునుపే, యాడుపుట్టువు బిడ్డతల్లి కావలసివచ్చినప్పుడు తల్లిశరీరపటుత్వమేమని చెప్పనగు

ను! బిడ్డమెట్టియారోగ్యభాగ్యముతో వర్ధిల్లఁగలుగును? ఇటువంటి నిదర్శనములు హిందూకుటుంబములలో సర్వసామాన్యములు. ఈ లేత వయస్సున బాలురు తమతోడివారితోఁ గూడికొని, బంతులాడుచు బొంగరములు త్రిప్పుచును, గోలీలుమీటుచు గాలిపటము లెగరవేయుచును నిశ్చింతహృదయులై వివిధవినోదముల విశృంఖలముగా విహరించుచుందురు. విలసనోత్సాహముతో బాలురింకను తల్లి యంకమునఁ జేరి యానందసారమునఁ దేలియాడుచుండ, నీకర్మభూమియందాడుజన్మముచేసికొన్న పాపకర్మమేమియోగాని, యబ్బాలుర యీడుతోడులకు నాటలు లేవు, గీటలు లేవు. ఆటలన్నియు నంతరించి పోవలసినవే. పొట్టపిల్లలకి నైవేద్యము పెట్టుచో మీఁగఁజూపులు మాను మేపులన్నట్లు, ఆడువారన్న పేరున్నమాత్రముతోనే వారు నంతుష్టి నొందవలసియున్నది. బాల్యాంక విలాసోల్లాసములకు వారిచ్చిపెట్టుకొనలేదు. వారికాటపాటలమీఁద బాళి తీరకయుండే జననీగృహములవీడి నూతనగృహములఁ బ్రవేశించి, పరాధీనులైయుండు మగలతోఁ గాపురముసేయుచు, నత్తమామల మెత్తిపొడుపులకు నలగుచు నాఁడుబిడ్డల బెదరింపులకుఁ గలగుచు పాముపడగక్రింద వసించు కప్పలాగున భయవిహ్వలలై మెలగుచు, కనిపెంచుబిడ్డలఁ జంకపెట్టుకొని, రక్తమాంసములుడిగి మక్కిబిక్కటిల్లి కృశాంగులై బలహీనలై ముఖమున సంతోషచిహ్నములు నింతయేనిలేక సంసారభారమును పైనవైచుకొని చూచువారికి జాలిగొలుపుచుందురు. "ఆడుపడుచు లేనగవారికి వలదట"! ఏలవలదు? వారిదేమితప్పు? ఆడుపడుచులున్న భవనమే శోభాయమానము. వారే శృంగారములకాటపట్టు. కన్నవారిపై వారికున్న యనురాగము మగబిడ్డలకుండదు. కాన, వారితప్పులేదు. వారింగన్నవా

రు వంశపారంపర్యాచారబంధములను శృంఖలను గాళ్లకేగాదు, చేతులకేగాదు — మనస్సాదిగా దేహమంతకుఁ దగిలించుకొని దానినుండి తప్పించుకొనుటకిసుమంతయేని ప్రయత్నముసేయక దీనులై యుండేదలై యుండి బాలికలకు వివాహమగు పర్యంతము తాము గాసిపడుచు తదనంతరము బాలికలను గాసిలఁజేయుచు వారు పడుకాటియలంబు గానఁజాలక దుఃఖిల్లుచు "ఆడుపడుచులే పగవారికివలదు" న్నమాత్రాన నఫలమేమి? ఆడుపడుచులులేనిచో సంసారయాత్ర జరుగునదెట్లు? ఈశ్వరేచ్ఛ నెఱవేఱునదెట్లు? పట్టిశ్రీరంగనీతులూరక యుచ్చరింపక, యుట్టియుగచాట్లు ముందుపడయుగాకుండు మార్గములరయవలయును. అన్నట్లు, ననుకొన్నట్లు, ననువర్తించిజాలము సేయక చింతామూలమగు బాల్యవివాహములను నిర్మూలముచేయఁ బ్రతిశుద్ధిగాఁ బూనుకొన వలయును.

పంద్రెండు పదుమూడేండ్ల బాలికకు భార్యాత్వము విధించి సంసారసాగరము నీదు పొమ్మని శాసించినట్లు, నదేయీడుగలబాలుని గృహయాజమాన్యము వహింపుమని నియమించి, బయటఁబోయి సంపాదించుకొనివచ్చి కుటుంబపోషణ చేయుమని నిర్బంధించినచో, నాతడెట్లు నిర్వహింపఁగలడు? అట్లు శాసించుటకు మనస్సొప్పునా? బాలకుని గనినట్లు బాలికనుగనలేదా తల్లి? ఇంతవిషమదృష్టి యెందులకు? తండ్రికిఁ గుమారునిపట్ల నొకదృష్టి, కుమారికపట్ల నింకొకదృష్టియా? నరకాసురవధయందు సత్యభామవరుని బరుని భిన్నవిధముగాఁ జూచినట్లా? ఇటువంటి పక్షపాతబుద్ధి ధర్మవిహితమా? విద్యాగంధములేని, యుక్తాయుక్తజ్ఞానమురాని, ముందువెనుకలరయఁజాలని, పుణ్యాపాపము లెఱుంగనేరని పసిబాలలయెడల నింతచిన్నచూపుఁ బ్రసరింపఁజేయుట ఆర్యవంశ సంతతివారగు హిందువులకు న్యాయముకాదు. భరతమా

తచేసిన పాపమేమి? నిర్బంధబాల్య వివాహపద్ధతి నిషేధముకాకయుండు ననంతకాలము నింతటి యఘోరసంభవములు నానాట నిరాఘాటముగాఁ బరిఢవిల్లుచునేయుండును. సంసారసాగరమ్ దుఃఖమ్ అని గ్రహించిన జ్ఞానలవంశములం దుద్భవించిన హిందువులు తమపసికందులపైన యుక్తవయస్సురాకముందే దుర్భరమగు దుర్దాంతమగు దుఃఖభాజనమగు సంసారభారము వేయుట అయుక్తముకదా? ఈసందర్భములలో బాలికావివాహనిషేధపుఁ జట్టముతక్క యింకొక్కమార్గము గోచరింపదు. అయినను రాజశాసనముకై చూపెట్టుకొనియుండుట జ్ఞానులయొక్కయు ధీరులయొక్కయు లక్షణముకాదు. రాజ శాసనమాశించుటవలన జాతీయదుర్బలత్వమును బయలుపఱచినట్లగును. శక్తిహీనులే పరులసహాయమును గాంక్షించుచుందురు, గాన స్త్రీపురుషులాబాలగోపాలము సంఘసంస్కరణమునకై నడుముగట్టుకొని సంఘీభావము ప్రబలఁజేసి నిశ్చలాంతరంగులై బాలికలకథమపక్షము పదునైదేండ్లకులోపుగా వివాహము చేయఁగూడదని శపథముచేసికొని తదనుగుణముగాఁ బ్రవర్తింప సమకట్టవలయును. పురుషులేదాయన్న, స్త్రీలు కొడాడనఁగూడదు. నిర్బంధబాల్య వివాహ జనితానర్థములననుభవింపవలసినవారు స్త్రీలేగాన, స్త్రీలే యెక్కువపట్టుదల చూపవలయును. బాలికా వివాహసన్నాహమునందు పురుషులు తిరిగితిరిగి తుదకు విసిగివేసరి యసహ్యసేయుచున్నపుడు; స్త్రీలే వారిని నిద్రలేపిమేల్కొలుపు వారైయున్నారు. ఈకార్యభార నిర్వహణమునందు స్త్రీలవంతే హెక్కువమై యున్నదనుట జ్ఞాతవ్యము

ఆడుబిడ్డలకుఁ బెండ్లియొనర్పఁదగిన వయస్సు హెచ్చించిననేగాని

ల్లకాయలకు పెండ్లాడఁదగిన వయస్సు హెచ్చించుట కవకాశములేదు. సంఘమునందు నెలకొనియుండు సంప్రదాయములనుబట్టిచూడ, బాలకిరువది యేండ్లకుముందు వివాహముకాకయున్న పక్షమున అబ్బాయికింకను పెండ్లికాలేదేమని ప్రశ్నలుబయలుదేరి, కన్యాన్వేషణార్థము వెడలినప్పుడు అంతతామసము చేసినందులకు సాకులుచెప్ప వలసివచ్చుచున్నది. బాలురిరువదియైదేండ్లవఱకు బ్రహ్మచర్యవ్రతమవలంబించుట విధ్యుక్తము. ప్రస్తుత విద్యాపద్ధతుల ప్రకారముసైతమంతకన్నమిన్న విద్యాభ్యాసము సమాప్తము కాఁజాలకయున్నది. విద్యాభ్యాసము పూర్తియగునందాక బాలురు బ్రహ్మచర్యవ్రతోత్సుకులైయుండి పదంపడి కన్యలకై వెదకఁబోయిరేని, యేచాయఁగనుసారించి పరికించినను బదిరెండేండ్లుమించని వధువులే పొడగట్టుచుందురుగాని, యుక్తవయస్సువచ్చినవారు గానరారు. వారి వదనారవిందములు గగనప్రసూనములు. అట్టిచో ననమ వివాహప్రాప్తికి సమ్మతింపవలసివచ్చును. ఆవంకనుయ్యి యీవంకగొయ్యి. ప్రస్తుతమున విద్యార్థి పాఠశాల విడిచివచ్చునప్పటికిఁ బ్రక్కలో భార్యయు నుయ్యాలలో బిడ్డయు సంరక్షణకై యెదురుచూచుచుందురు. ఒడలఁ జెమటలూర రాత్రింబవళ్లు చదివిచదివి వల్లించి వల్లించి పరీక్షలలో నుత్తీర్ణుడగునాటికిఁ దండ్రి చేతనున్నధనమంతయు వ్యయమై అబ్బాయి యెన్నడు సంపాదించునోయని స్వాతికార్తెముత్తెపుఁజిప్ప తెఱంగున నోరుతెఱచుకొని తపించుచుండును; ఆలును బూలుఁగొనుటకేనిఁ జేతఁగాసు లేకవెత నొందుచుండును. తానునువిద్యాభ్యాసనాయాసము చేఁ జిక్కి నరములయందు సత్తువదక్కి యలసియుండును. విద్యాభ్యాసి కూటటమెక్కడ? నిర్బంధబాల్య వివాహ సంప్రదాయ మందునంత

కాలము నిట్టికష్టములు తప్పక యనుభవించుచుండ వలసినవే. కావున శ్రీగాంధిమహాత్ముడు చెప్పినచొప్పున స్త్రీపురుషులెల్లరు కృతనిశ్చయులై గురుపారంపర్యమని దయచూడక, సంఘసంస్కరణమని యెగ్గాడక, అనారోగ్య పద్ధతులంగాపాడక, కాలపరిణామావశ్యకములం ద్రోపాడక, శ్రోత్రియులంగూడక, ధైర్యమువీడక, మనోవ్యథతో మాడక, ముందుఁజననోడక నిర్బంధ బాల్యవివాహముల నిర్మూలము చేయ సంకల్పించుకొనుట యవశ్యకర్తవ్యము. రజస్వలానంతర వివాహసంకల్పము వెంటనే సాధ్యముకాదేని, బాలికలంగన్న జననీజనకులును, పెండ్లాడిన యువకులును వారికిఁబదునైదేండ్లు నిండినందాక నిషేకకార్యప్రయత్నము చేయఁగూడదనియైనను సంకల్పించుకొనుట యవసరమైయున్నది. పిల్లకాయలు చెడిపోదురని కొందఱును, పిల్లలబాధ్యత తప్పిపోవునని మఱికొందఱు నూహించి, ఆడుబిడ్డలు సమార్తాడినతోడనే నిషేకకార్యము తలపెట్టుచుందురు. మఱియు, పెంచి పెద్దచేయవలసియున్న పసిపాపలను విడిచి ప్రథమభార్యగతించినప్పుడు, పునర్వివాహము చేసికొన్న పురుషులందఱును సతులు ఋతుమతులగునదే తామసముగా గర్భాధాన కార్యమునకుఁ దొందరపెట్టుచుందురు. బాలకులు యౌవనవంతులైనతర్వాత కొంతకాలము సావకాశముగా వారికి భార్యలంజేర్చుచుండ, బాలికలు తేఱుకొనుటకేని వ్యవధానమొసంగక భర్తలఁజేరనిచ్చుట యుచితము కాదనిచెప్పవలయునా? కాఁబట్టి బాలికలు పదునైదేండ్లునిండి యువతులగునందాక నిషేకకార్యము చేయఁగూడదని సంకల్పించుకొనవలయును. సంకల్పబలముననే సకలకార్యములు సాధ్యమగుచుండును. సంకల్పబలముననే భగీరథుని ప్రయత్నము సాధ్యమయ్యెను. సంకల్ప బలముననే,

దేవదానవుల మృతమును సాధింపఁగలిగిరి. సంకల్పబలముననే శ్రీరాముడు లంకంజొచ్చి రావణాసురుని వధించి సీతమ్మను చెఱనుండి విడిపింపఁగలిగెను. సంకల్పబలముననే మహాభారతయుద్ధము కొనసాగింపఁబడెను. మనశ్శక్తికి నీడైన శక్తివేఱొండు ప్రపంచమునఁ గానరాదు. సింహమునందు సంయమము చేయుటవలన సింహబలమును, ఏనుగునందు సంయమము చేయుటవలన ఏనుగుబలమును సిద్ధించునని యోగశాస్త్రమునందు వచింపఁబడియున్నది. కాన నీస్వల్పకార్యము — పదునైదేండ్లుదాటునందనుక బాలికలకు గర్భాధానము చేయంగూడదను కార్యమును సంకల్పించినచో, నట్లాచరించుట యసాధ్యముకానేరదు. అట్లు చేయుట యుక్తము, ఆరోగ్యశాస్త్రోక్తము. అట్లు చేయుట బాలారిష్టహరము, దేశక్షేమకరము.

ఫ్రాంసు రషియా దేశములలో సంఘబలాభివృద్ధికై నూతన వివాహశాసనములు చేసికొనుచుండ, మన కులసంప్రదాయపుఁగట్టుదిట్టములు తద్విరుద్ధ ఫలదాయకములైయున్నవి. వయస్సుచెల్లిన పురుషులెవ్వరేని బాలికలంబెండ్లాడ మనస్సొగ్గక వితంతుద్వాహము చేసికొన్నచో, సంఘమునుండి బహిష్కృతులగుచున్నారు. వారినిజూడ వీరుకంటకములాడఁ దొడంగెదరు. వీరినిజూడ వారుపెడమోము వెట్టెదరు. మఱియు బాలమాతలు కనునట్టి శిశువులు పురిటిల్లు దాటి వచ్చునదే యొకగండమగుచున్నది. గండముదాటి పిండము బయటఁబడినదని సామెత. జనాభాలెక్కలనుబట్టిచూడ, నమెరికాఖండమునందుఁబుట్టిన శిశువులు నూరింటికి నేడుగురుమాత్రము కడతేఱుచుండ, మనభరతఖండమునందు మరణించు శిశువులసంఖ్య యం

తకు నైదింతలకన్న మించుచున్నది. నూరింటికి రమారమి మూప్పదియైదుమంది యనుట. ఆయాపట్టణములయందలి సంఖ్య ప్రత్యేకింపగా, మనచక్రవర్తిగారి స్వస్థానమగు లండను నగరమున వేయింటికి నెనుబది (80) శిశువులుమాత్రము చచ్చుచుండగా, బొంబాయినగరమున వేయింటికి నారువందల యరువది యారు (666) శిశువులు గతించుచున్నట్లు తెలియుచున్నది. ఈవిధముగా హిందూదేశము నందేటేట నిరువదిలక్షల శిశువులు పుట్టినవెంటనే గిట్టుచున్నారు. బిడ్డలగతి యిట్లుండ, పెద్దలగతియే గనుడు. “శతవర్షములుదాక జీవితము చెప్పిరేగాని” సగటున లెక్కింపగా, హిందువుల యాయుర్దాయముకన్న నమెరికా జనుల యాయుర్దాయము రెండింతలని తెలియుచున్నది. ఈవిషాదకరమగు స్థితికిఁగారణమేమి? బాల్య వివాహ పద్ధతియే కారణమని చెప్పవలసియున్నది. మనదేశములో పంద్రెండులేక పదుమూడేండ్ల బాలికయే కనిపెంచుతల్లి కావలసివచ్చినప్పుడు, ఆబాలిక పడు ప్రసవకష్టమేమి, మాతృత్వభార నిర్వాహణకష్టమేమి వర్ణింప నివ్వారితరము? ఆబాలికయొక్క దేహపటుత్వముగాని మనోదార్ఢ్యముగాని యేపాటిదైయుండును? శరీరావయవపుష్టి పంతొమ్మిదవ యేటగాని స్త్రీలకు పూర్తిగా లభింపదని వైద్యశాస్త్రజ్ఞులు వక్కాణింతురు. చిన్నవయస్సులో గర్భోత్పత్తి యగునేని, పిల్లలు బలహీనులగుదురని ఆయుర్వేద విశారదులగు చరక సుశ్రుతులుకూడ నివేదించియున్నారు. వృక్షములాదిగాగల యీబ్రహ్మాండ భాండమున నిండారియుండు ప్రకృతికాంతయంతయు నిదేపాఠమునుబోధించుచున్నది. తొలిపిమొక్క వెన్ను వేయుటక్కరాదని యావెన్ను వెంటనే త్రుంచివేయుదురు. అంటుమామిడి త్వరలోపూచినచో ఫలవృద్ధికాదని

తోడనే పూతను గిల్లివేయుచుందురు. ఈశ్వరనిర్మితమగు ప్రకృతికంతట మూలసిద్ధాంత మొక్కటియే. “ఇరువదియైదేండ్ల ప్రాయముగల పురుషుడు పదునారేండ్లయువతిని వివాహము చేసికొనవలయును; అట్లుగానియెడల సంతానోత్పత్తి కలుగదు; కలిగినను బిడ్డలు బలసంపన్నులైయుండరు” అని వైద్యశాస్త్రాచార్యులగు ధన్వంతరి నిర్వచించియున్నారు. క్షేత్రబీజములు సారహీనములగునేని ఫలము సన్నమగుననియో, లేదా సారహీనమగుననియు ప్రతికృషీవలుడెఱింగిన సంగతియేగదా? ఇంగ్లాండునందు లార్డుఛాంసలర్లు (Lord Chancellors), ప్రీమియర్లు (Premiers) పెక్కండ్రు ఎనుబది తొంబది యేండ్లవఱకు మనోదార్ఢ్యము దేహపటుత్వము గలవారై జీవించుచుండ, హిందూదేశమునందు దేశసేవానిరతులగు శ్రీయుత గోఖలే, సి. ఆర్. దాస్, ప్రభృతులు ఏబదియేండ్లు నిండినిండకమున్న జీవయాత్రతో గాసిపడి యలసి దీర్ఘనిద్ర చేసినవారగుచున్నారు. శాస్త్రవిదితములగు నియమము లిట్లుండియు, హిందూవివాహ పద్ధతులవలన నిరువదైదేండ్లు దాటకమునుపే హిందూయువతి అవ్వ (తల్లికిఁదల్లి) యగుట తటస్థించుచున్నది. ఇట్టిదుర్బలలైన యబలలు కనియిచ్చునట్టి బిడ్డలుగల దేశమెట్లభివృద్ధి పొందఁగలదు.

ఇటువంటి కష్టాదిష్టములఁజూచి సైరింప నోపక హిందువుల ప్రస్తుత క్షీణస్థితికి బాల్యవివాహపద్ధతులే హేతుభూతములైయున్నవని తెలిసికొని, శ్రీస్వామి శ్రద్ధానందులవారు గడచిన అక్టోబరుమాసమున ఢిల్లీమహానగరమున నొకసభ జరిగించి, “25 యేండ్లలోపుగ బాలురకును 16 యేండ్లలోపుగ బాలికలకును వివాహము జరుపఁగూ

డదనియు, భార్యావియోగము కలిగినవారు (Widowers) కన్యల వివాహము చేసికొనగూడదనియు, అక్షతయోనులైన బాలవిధవలకు కన్యలకు వలెనే వివాహము చేయవచ్చుననియు" తీర్మానములు గావించిరని తెలియవచ్చుచున్నది. బెంగుళూరునందు కొంతమంది బ్రాహ్మణులు కన్యలకు రజస్వలానంతర వివాహములు జరిగించుచు కులమునుండి బహిష్కృతులుగాక యితరులతో సాహచర్యము కలిగియున్నారు.

నిర్బంధ బాల్యవివాహ విధానము పూర్వాచారమైయున్న కారణమున, దానికిభిన్నముగాఁ బ్రవర్తించినచోఁ బాపమాపాదిల్లుననియు, తలపైన మిన్నులు పడుననియు వితర్కింపఁ బనిలేదు. ఆచారమనునది యనుల్లంఘ్యమగు నడ్డకట్టకాదు. పలువురుకూడి, మంచిసెబ్బరలాలోచించి, యేకీభావముతోఁ బ్రవర్తింతమని నిశ్చయించుకొని, యాచరించునదే యాచారమనఁబడుచున్నది. ఆచారములు కాలావస్థ పరిణామముల కానుగుణ్యముగా సర్వదా మాఱుచునే యుండును. ప్రథమమున వేదకాలమందేమి తర్వాత చాలాకాలమువఱకేమి, హిందువులయందు నిర్బంధ బాల్యవివాహము లాచరణములో నుండినట్లు గన్పట్టదు. మహమ్మదీయులీ భరతఖండముపై దండయాత్రలు సలిపి దేశమాక్రమించుకొని పెండ్లికాని హిందూవనితలఁ జెఱపట్టి విశృంఖలవృత్తితో నెత్తికొనిపోవుచు, రాజ్యమల్లకల్లోలము చేసియుండినప్పుడు, ఆడుబిడ్డలకుఁ జిన్నవయస్సుననే పెండ్లిగావించి యొకఅయ్య కప్పగించి బయటఁబడనీయక పరదా (ఘోషా) పద్ధతి నవలంబించినచోఁ దల్లిదండ్రుల బాధ్యత తప్పుననియు, పరులవలనఁగలుగు బాధలతో

లగుననియుఁ దలంచి, ప్రాణమాన రక్షణార్థమై యాపద్ధర్మముగా నప్పటి స్మృతికారులు క్రొత్తకట్టుఁబాట్లను విధించిరి. అట్టిసంఘ సంస్కరణమునే మనము నాచారమనుకొనుచున్నారము. ఆవిషమకాలపు దుండగము లిప్పుడులేవు. అటువంటి యాపద్దశలు గడచిపోయి దేశమునందు మార్పులేర్పడియున్నవి. అట్లయ్యు, నీయాచారరహస్యము మనకు గూఢమైయున్న కతమున, పునస్సంఘ సంస్కరణోద్యమమునకు వెనుదీయుచున్నాము. మనపూర్వులు తమకాలములోఁ దటస్థమైన యావశ్యకములంబట్టి పద్ధతులను సంస్కరించుకొన్న విధముననే, మనముసైత మిక్కాలస్థితిగతుల ననుసరించి పద్ధతుల మార్చుకొంటిమేని, యట్టినూతన పద్ధతులను మనసంతతివారికిఁ బూర్వాచారములై పవిత్రములై వారియాదరణకుఁ బాత్రములైనవై యొప్పారుచుండును. ఇప్పటికిని క్షత్రియులలో రజస్వలానంతర వివాహములేగాని, నిర్బంధ బాల్యవివాహము లేమూలలను గానరావు. వారును ద్విజులేకదా! ద్విజకులములో మధ్యములుగానుండు క్షత్రియులయందు గానరాని యీనిర్బంధ బాల్యవివాహపద్ధతి తదితర బ్రాహ్మణ వైశ్యులందుఁ దలచూపి నెలకొనియుండుటకు హేతుభూతమైనదెద్ది? క్షత్రియులు తమస్త్రీలను గాపాడుకొనఁగలిగియుండిరి. క్షాత్రగుణములేమి, బ్రాహ్మణ వైశ్యులు ఆపద్ధర్మముగా నప్పటి యక్కఱలంబట్టి యీపద్ధతి నవలంబింపవలసివచ్చినది. పెండ్లిముహూర్తమునాటిరాత్రియే వధువును వరుని సమీపమునం బరుండఁబెట్టు నాచారమొండు కొన్నిచోట్లం గలదని పైన సూచించియుంటిని. దీనివలన గ్రహింపఁదగినదేమి? పూర్వకాలమందు రజస్వలానంతర వివాహపద్ధతి యాచరణములో నుండినట్లు దీనియర్థముకాదా? బృహత్కథను విరచించి

నట్టి గుణాఢ్యపండితుని చరిత్రమువలనను వినినట్టి శాతవాహనుని చరి
త్రమువలనను, ఆదిసములలో (అనగా క్రీస్తుశకారంభ దినములలో)
బ్రాహ్మణకన్యలు — వారిలోమునికన్యలు — రజస్వలానంతరము
నం గొంతకాలము అవివాహితలైయుండినట్లు బోధపడుచున్నది. "శ్రీహ
ర్షవర్ధనుడను చక్రవర్తియొక్క పుత్రికను వైశ్యునికిచ్చి పెండ్లిగావిం
పం బడెననియు, ఆయనసోదరి యుక్తవయస్సు వచ్చినపిమ్మటనే పెం
డ్లాడెననియు, వివాహ దినముననే పునస్సంధానము జరుపం బడె
ననియు వాగ్భట్టు వ్రాసి యున్నట్లును వాగ్భట్టు తానే ౧౨ సం
వత్సరముల బాలికను వివాహమాడినట్లును", స్వామి శ్రద్ధానందు
లవారు గడచిన నవంబరులో చెన్నపట్టణమం దుపన్యసించుచు విశ
దపఱిచి యున్నారు. ఈ హర్షవర్ధనుడు క్రీ, శ. ౬౦౬ వ సంవత్స
రమునుండి ౬౪౭ వ సంవత్సరము వఱకు రాజ్య పరిపాలన చేసె
ను. తర్వాత నేబది వర్షములకే అనగా క్రీ. శ. ౭౧౨ వ సంవత్స
రమున హిందూ స్థానముపై మహమ్మదీయులు మొట్ట మొదట
దండెత్తి వచ్చిరి. ఆవల రెండు వందల సంవత్సరములకు మహమ్మ
దు గజినీవచ్చి దేశమును కీలాభీలముచేసి బీభత్సపఱిచెను. ఈఘోర
విషమావస్థలయందే బాల్యవివాహము లారంభమైనవి. ఆర్యులు దేశ
కాల పాత్రలనెఱింగి నూతన నిబంధనల శాసించుకొనుచుండిరి.
అదిధర్మశాస్త్ర విహితమే. "పరిశుద్ధములగు వేదములందు విధింపం
బడ్డ పద్ధతులైనను కాలవశమున పురాతనములై (తత్కాలమునకుం ద
గినవికానివై) వాడుకలో లేకపోవచ్చును. జన బాహుళ్యముయొక్క
తాత్పర్యము విషమించియున్నచో, నాపద్ధతులను దప్పక త్యజింపవల
యును" అని మితాక్షరములో ౧, 3, ౮ సం జెప్పంబడి యున్నది

శ్రీవిజ్ఞానేశ్వరవిరచితమితాక్షర ధర్మశాస్త్రమును బదునొకండవ శతాబ్ద
మందు, అనగా మహమ్మదు గజనీ పిమ్మట నూరేండ్లకు లోపుగ
విరచించిరి. ఈవిమర్శనములంబట్టి చూడ, నామధ్యకాలములో సంఘ
సంస్కర్తలు బయలుదేరి తమచర్యల కాధారభూతముగాం బైసి
ద్ధాంతమును జేకొని నాటి యిక్కట్టులనెంచి యక్కఱల ననుసరించి
యాచార సంప్రదాయముల సంస్కరించినటుల స్ఫుట మగుచున్నది.
మను, వసిష్ఠ, గౌతమ, బోధాయనాదుల ధర్మశాస్త్రములందుం గ
క్షేత్రప్రాప్తికై నెనిమిది విధానములను, పుత్రప్రాప్తికిం బద్నాల్గువిధా
నములను బూర్వీకు లంగీకరించినట్లు పేర్కొనంబడి యున్నవి. వాని
లో ననేకములు వినుటకు నింపితములును గాంజాలవు. అయ్యవి యేల
పరిత్యక్తములై యిపుడు నామరూపములులేక సమసిపోయినవి? కా
లములు మాఱెను. భావములు వేఱాయెను. అట్టిచో నాచారములు
భేదపడుట చోద్యమా? సంఘ సంస్కర్తయగు నాపస్తంబు లవతరిం
చి వానినెల్ల నిషేధించిరి. శ్రీమహాభారత వీరులందఱు మనకుం బూ
జనీయులు. వారి ధైర్యవీర్య గాంభీర్యాది గుణ నికాయములు మన
కాదర్శప్రాయములు. అయిన నాకాలమునాటి ద్రౌపదీ వివాహ
వృత్తాంతమును, పాండు ధృతరాష్ట్రులయు ధర్మభీమార్జు నాదులయు
జనన వృత్తాంతములును ఆకర్ణింప నవనాగరికులమైన మనకుంగర్ణకఠోర
ములుగా నుండలేదా? ఆసంప్రదాయము లెటుల మాయమైనవి? ఆ
వ్యవస్థ లిక్కాలమం దనవసరము లగుటయేగదా కారణము? ఈప్ర
కార మాచారనియమము లప్పటప్పటికి మాఱుచునేయుండును. మఱి
యు నిందొక్కవిశేషము గ్రహింపం దగియున్నది. పైంగన్న చతు
ర్దశవిధ పుత్రులలో నియుక్తికిం గానీనుడు, సహోఢుడు అని నామభే

దములు గలవు. కానీనుడనగా వివాహము కాకపూర్వము కన్యకు జన్మించినవాడు. సహోఢుడనగా గర్భిణిగానున్న కన్నియ నుద్వాహము చేసికొన్నపుడు అగర్భిణియై యుండినకన్య గన్నపుత్రుడు. పూర్వకాలములో రజస్వలానంతర వివాహములు జరుగుచుండినవనుటకు నీయుదాహరణములు ప్రమాణములుగావా, ప్రబల సాక్ష్యములు గావా?

ఇంక నాచార మడ్డమందురా? శాస్త్రిమెడ్డము యెంతురా? ఆచారములు శాస్త్రిములు మానవుల కోసరము ఏర్పడినవికాని, ఆచారముల కోసరము శాస్త్రిముల కోసరము మానవులేర్పడిన వారుగారు. శమోదమస్తపశ్శౌచం క్షాంతిరార్జవమేవచ। జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మంకర్మస్వభావజమ్॥ అని భగవద్గీతా వాక్యము. ఏతత్కర్మాచరణ నియతులైన వారెంతమంది యున్నారు? ముక్కుపట్టుకొని తపస్సుచేయుచుండుచో బ్రాహ్మణుల నాదరించువారెక్కడ? "కృషిగోరక్ష్య వాణిజ్యం వైశ్యంకర్మ స్వభావజమ్॥" అనియు భగవద్గీతా వాక్యము. వైశ్యులలో గృషికులెవ్వరేమైరి? ఎంతమంది గోమతులై గోవుల కాశ్రయమొసంగి యున్నారు? వాణిజ్యము మాత్రము చేపట్టి కృషిగోరక్షణధర్మములేల విడిచిపెట్టిరి? ఈకర్మ విభజనము కాలభేదముచే నేర్పడినదిగాని యితరముగాదుగదా. "సత్యంవద" యని వేదము ఘోషించుచుండ, బలిచక్రవర్తి రాజ్యచ్యుతుడు కావలసి వచ్చినప్పుడు "ప్రాణవిత్త మానభంగమందు ... బొంకవచ్చు"నని యాపద్ధర్మముగా శుక్రాచార్యులు బోధించిరి. "పితృదేవోభవ" యని శ్రుతి వచనముండ, దండ్రియైన హిరణ్యకశిపునితోడ వికటించి విరోధి శాస్త్రిములు పఠించుచుండినట్టి ప్రహ్లాదుడు మహాత్ముడని శ్రీమహాభాగవతము ప్రకటించుచున్నది. నీతి భంగము సంఘటిల్లలేదా? ప్రతివిషయమునను సమయ సందర్భములు గమనించి చరించుటయే సమంజసము. "పలుగురాడుమాట పాడియై ధరజెల్లు"నని వేమనయోగి వచనము. కాబట్టి బాల్య వివాహము లయుక్తములని సంఘము వారి యభిప్రాయమైనచో, వానిని వర్జింప వలయునని సభలుచేసి ఘంటాపథముగా దీర్మానించుకొనవచ్చును. నిరంతరము బాల్యవివాహ వృత్తాంతములు చింతాక్రాంతములై యాపద్ధతి తప్పని చెప్పుచుండ, నది యయుక్తమని యాయుర్వేద లిఖిత సిద్ధాంతములు నొక్కి చెప్పుచుండ దేశ చరిత్రాంతర్గత దృష్టాంతము లొప్పుచుండ, మన మైకకంఠ్యముగా నైక్యభావముతో నటుల నేల తీర్మానించుకొనగూడదు? అట్లుచేయుట అబ్రాహ్మణ్యమా, అనాచారమా, అనుచితమా, అధర్మమా, అఘమా? పాలసంద్రమునం దావిర్భవించిన లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువు చేబట్టినప్పుడు, ఆలోకమాత సంపూర్ణయౌవన శోభాలంకృతయై యుండెగాని పసిబాలగా వెలయలేదు. ఈనిదర్శనము మనకాదర్శముగా దర్శనీయము.

ప్రస్తుత కార్యసాధక బాధకముల సాకల్యముగ నాలోచించి కాలస్థితి గతుల గ్రహించి విచారింపగా సంఘబలాభివృద్ధికిని దేశక్షేమాభివృద్ధికిని నిర్బంధ బాల్య వివాహపద్ధతి చాలప్రతిబంధకముగా బరిణమించుచున్నది. బాల్య వివాహ నిషేధ సంకల్పమే అత్యుత్తమ సంకల్పము. అదికానిచో, బాలికలు పదునైదేండ్లు నిండి శాస్త్రోక్తరీతి యువతులగు నందనుక నిషేక కార్యము చేయగూడ

డని సంకల్పించి, మనస్కరించి యాపద్ధతిఁ దోడనే యవలంబిం
చు, నెవ్వరేని బాలికా వివాహము చేయనొల్లక రజస్వలానంతర
వివాహమునకుం గడంగుచో సంఘమువారు వారితో వికటింపక వారి
ని బహిష్కారాది నియమములను గుఱిచేసి నిర్బంధింపక చేదోడువా
దోడుగా నుండి సమ్మతి నొసంగి వారికి స్వేచ్ఛావృత్తిం బ్రసాదించి
దేశాభివృద్ధికిం దోడ్పడి పుణ్యమునం బోదురు గాక.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

శిఖరం కోటీశ్వర గుప్త,

ఒంగోలు.

P. V. R. H. S. PRESS, ONGOLE.

END OF TITLE